
# గ్రీసు దేశంలోని క్రైస్తవులు యెరూషలేంలోని పేద క్రైస్తవులకు సహాయం చేశారు.

## తాము నివసించే ప్రాంతంలోని ప్రజల అవసరాలను తీర్చాలని పిల్లకు బోధించండి



**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, మేమందరం కలిసి అవసరతలో ఉన్న ప్రజలకు సహాయం చేసేటప్పుడు, జ్ఞానయుక్తంగానూ, దాతృత్వంతోనూ పనిచేయడానికి సహాయం చేయి."

పిల్లల వయస్సు మరియు అవసరములకు సరిపోవునట్టి పిల్లలు నేర్చుకొను కార్యక్రమములలోనుండి ఏదైన ఒకటి ఏర్పరచుకొనుము.

క్రీస్తునందు సహోదరులు మరియు సహోదరీలైన నిరుపేద క్రైస్తవులకు కొరింథీయులు ఏ విధంగా సహాయం చేశారో ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ వివరించాలి.

**నేపథ్యం :** యెరూషలేంలోని విశ్వాసులు తీవ్రమైన కరువువల్ల ఆకలితో అలమటిస్తున్నారని పౌలు విన్నప్పుడు, అతడు మిషనరీగా పనిచేస్తున్నాడు (సువార్తను ప్రకటిస్తూ వివిధ ప్రాంతాలలో పర్యటిస్తున్నాడు) వారికి సహాయం చేయవల్సిందిగా అతడు వివిధ దేశాలలోని విశ్వాసులను కోరాడు. ఇవ్వడంఅనే ఆ స్పందన ఒక బృహత్తర కార్యం అయ్యింది. చాలా సంఘాలు ఆ కార్యక్రమం కొరకు డబ్బును పోగుచేశాయి. ఆ డబ్బును తగిన వ్యక్తులకు అప్పజెప్పేలా విశ్వాసులు జాగ్రత్త తీసుకొన్నారు. ఎందుకంటే ఆ వ్యక్తులు యెరూషలేంలో ఆకలితో బాధపడుతున్న పేద క్రైస్తవుల ఆకలి మరియు అవసరాలు తీర్చడానికి ఆ డబ్బును సరిగ్గా ఉపయోగించవల్సినవారు.

**1 కొరింథి.16:1-4 చదవండి** లేదా ఆ వాక్య భాగం ఆధారంగా తమ అర్పణలు ఏ విధంగా చెల్లించాలో కొరింథీయులకు వివరిస్తూ అపొస్తలుడైన పౌలు ఏం వ్రాశాడో చెప్పండి. ఆ తర్వాత క్రింది ప్రశ్నలడగండి.

- కొరింథిలోని సంఘంకాక మరే ఇతర సంఘాలు పేదవారికి ఇచ్చాయి? (1వ వచనం చూడండి)
- విశ్వాసులు తమ కానుకనే విధంగా ఇచ్చారు? (2వ వచనం)
- వారు తమ కానుకలను ఒకేసారి పూర్తి మొత్తం ఇచ్చారా? (2వ వచనం)
- ఆ డబ్బు ఏ విధంగా ఎక్కడికి పంపించబడిందో చూసుకొనే విషయంలో ఆ సంఘం ఎటువంటి జాగ్రత్త తీసుకొంది? (3వ వచనం)
- పౌలు అభిప్రాయం ప్రకారం ఈ కానుకలెంత ప్రాముఖ్యమైనవి? (4వ వచనం. క్రొత్త సంఘాలను స్థాపించే పనిలో పౌలు తీరిక లేకుండా ఉన్నాడు. అయినా యెరూషలేంలో శ్రమపడుతున్న వారి విషయంలో శ్రద్ధతీసుకొని వారి కొరకు సమయం వెచ్చించి, వారి కొరకు సేకరించబడిన డబ్బు సరిగ్గా వినియోగమయ్యేలా ఆ పనిని పర్యవేక్షించాడు).

పేద క్రైస్తవుల కొరకు ఇవ్వమని తాను చేసిన విజ్ఞప్తికి విశ్వాసులు ఏ విధంగా స్పందించారని పౌలు కొరింథీయులకు చెప్పాడో **వివరించండి.**

- పౌలు వారికి రెండవ ఉత్తరం వ్రాసి ఎంత మంది విశ్వాసులు ధారాళంగా ఇస్తున్నారో తెలియజేశాడు (2 కొరింథీ 8:1-7; 10-11 మరియు 19-21)
- గ్రీసు దేశంలో ఉత్తర భాగాన ఉండే మాసిదోనియాకు చెందిన అతి పేద క్రైస్తవులు ఎంతో త్యాగపూరితంగా ఇచ్చారు.
- ఇవ్వడానికి తమను కూడా అనుమతించాలని నిరుపేదలైన మాసిదోనియావారు అర్థించారు.
- కొరింథీ సంఘంవారు వారానికి కొంత మొత్తం చొప్పున తీసి ప్రక్కనపెట్టి అపొస్తలులు యెరూషలేంకు వెళ్తున్నప్పుడు వారితో పంపించేవారు.
- వారి కానుకలను యెరూషలేంకు తీసుకొని వెళ్ళడానికి నమ్మకమైన మనుష్యుల పేర్లను ప్రతిపాదించమని పౌలు వారికి చెప్పాడు. దానివల్ల ఎలాంటి అనుమానాలకు తావుండదని అతని ఉద్దేశం.

- ఆ కానుకల ముఖ్య ఉద్దేశం, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం మాత్రమేకాక దేవున్ని మహిమపర్చడం కూడ.

"గొప్ప అర్పణ"లను గూర్చి కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి. పెద్దపిల్లలు చిన్నపిల్లలకు సహాయపడాలి.

- ఆరాధన నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయాలి.
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి, కథకుడు, పౌలు, తీతు, శత్రువు. కథకుడు కథను సమీక్షించి, పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.
- చిన్న పిల్లలు క్రింది పాత్రలు ధరించాలి, పేదవారు, కొరింథీయులు, మాసిదోనియావారు, కొరింథీయుల వద్ద కానుకల కొరకు నాణాలుండాలి. లేక చిన్న రాళ్ళను వాడినా ఫర్వాలేదు.

**కథకుడు :** కథలోని మొదటి భాగం కొరింథి 16:1–4 ఆధారంగా చెప్పాలి. తర్వాత "యెరూషలేంలోని పేద ప్రజలు ఏమంటున్నారో వినండి" అనాలి.

**పేద క్రైస్తవుడు :** మా పంట చేతికిరాలేదు. ఒక సంవత్సరంలో మేమంతా ఆకలితో చనిపోతాం దేవుడే మాకు సహాయం చేయాలి.

**కథకుడు :** వీరికి ఎంతో దూరంలో ఉన్న కొరింథి పట్టణంలో పౌలు కొరింథీయులతో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**పౌలు :** యెరూషలేంలో ఆకలితో ఉన్న పేదవారికి సహాయపడడానికి మనం ధారాళంగా ఇవ్వాలి. ప్రతి వారం కొంత డబ్బు ప్రక్కనపెట్టి ఆదివారం రోజు దానిని కానుకగా ఇవ్వాలి. కొంతకాలమైన తర్వాత, నేనొచ్చి ఆ కానుకను తీసుకొని వెళ్తాను.

**కథకుడు :** వినండి క్రీస్తు విరోధి తన సహాయకుడైన దయ్యాలతో ఏమంటున్నాడో వినండి.

**విరోధి :** ఓహ్! అలా వీల్లేదు. సంఘాలు ఒకరితో ఒకరు సహకరించుకొంటున్నారు. వారు కలిసి పనిచేయకుండా అపవాది శక్తులమైన మనం నిరోధించాలి. వారు మరీ ఎక్కువగా ఇస్తున్నారు. ఒకరికొకరు సహాయపడుతున్నారు. వారిని మనం నిరుత్సాహపర్చాలి.

**కొరింథీయులు :** కానుకలను సేకరించడానికి ఒకపెట్టె చుట్టూ తిరిగి వెళ్తూ ఈ విధంగా అనాలి "ప్రతి వారం కొద్దికొద్దిగా ఇవ్వగలుగుతున్నందుకు సంతోషంగా ఉంది. మాకోళ్ళు పెట్టే గుడ్లనుండి నేను రోజూ ఒకటి తీసి ప్రక్కన పెట్టాను. వాటినమ్మితే డబ్బు వచ్చింది. ఇదిగో ఆ డబ్బును కానుకగా అర్పిస్తున్నాను" మరొకరు "నేను శాలువాలు తయారుచేసి వాటినమ్మాను. ఆ డబ్బును అర్పణగా ఇస్తున్నాను" అనాలి.

**విరోధి :** కోపంగా కాళ్ళను నేలపై కొడుతూ "ఒకేసారి పెద్ద మొత్తంలో కానుక చెల్లించకుండేటట్లు చేయడంలో మనం విఫలమయ్యాం. కాబట్టి పోగుచేసిన డబ్బు విషయంలో నిర్లక్ష్యంగా ఉండేలా చేద్దాం. ఆ డబ్బును యెరూషలేంకు తీసుకొని వెళ్ళే వ్యక్తుల విషయంలో నేను అనుమానాలు రేకెత్తిస్తాను వారు దానిలో నుండి కొంత దొంగిలించేలా చేస్తాను.

**కొరింథీయులు :** ఇద్దరు వ్యక్తులను ప్రత్యేకించి మీరిద్దరు ఈ డబ్బు విషయంలో బాధ్యత తీసుకొంటారు. మేం మిమ్మల్ని నమ్ముతున్నాం దయచేసి మేమిచ్చే ప్రతి పైసకు లెక్క వ్రాసి ఉంచండి.

**కథకుడు :** కథలోని రెండవ భాగం చెప్పి, చాలా కాలం తర్వాత పౌలు మాసిదోనియా దేశానికి వెళ్ళాడు. మాసిదోనియా వారు అతనితో ఏమంటున్నారో వినండి.

**మాసిదోనియా వారు :** "పౌలూ! యెరూషలేంలోని మన సోదర, సోదరీలు ఆకలితో అలమటిస్తున్నారని చెప్పావు" "మేము కూడా పేదవారమే కాని వారికి సాయంచేయాలనుకొంటున్నాం". "కొరింథీయులవలె మేం కూడ ఈ గొప్ప అర్పణలో పాలుపుచ్చుకోవడానికి దయచేసి మాకు అవకాశమివ్వండి".

**పౌలు :** దేవుడు మీ త్యాగాన్ని మరియు దాతృత్వాన్ని దీవించును గాక! మీ వద్ద కానుకను సేకరించడానికి నేను తీతును పంపిస్తాను.

**కథకుడు :** తీతు కొరింథీయులను కూడా దర్శించాడు. అతడేమంటున్నాడో వినండి.

**తీతు :** అన్ని సంఘాలు కలిసి ప్రారంభించిన ఈ గొప్ప కార్యాన్ని పూర్తి చేయడానికి మీరెంతో సంతోషిస్తారు. అందరి నమ్మకం చూరగొన్న ఇతర సోదరులతో కలిసి కానుకలను తీసుకొని వెళ్ళడానికి నేను వచ్చాను. కానుకగా సేకరించిన డబ్బును యెరూషలేంకు తీసుకొని వెళ్ళేందుకై నాతో పాటుగా రావడానికి మీ మనుష్యులు సిద్ధంగా ఉన్నారా?

**కొరింథీయులు :** యెరూషలేంలో బాధపడుతున్న వారిని ఆదుకోవడానికి మా వంతు సహాయం మేం చేయాలనుకొంటున్నాం. ఈ ఇద్దరు వ్యక్తులెంతో నమ్మకమైనవారు. వారు నీతోపాటు వస్తారు. (వారు తీతుతో కలిసి పేద క్రైస్తవుల వద్దకెళ్ళి వారికి ఆ డబ్బును అందజేస్తారు)

**పేద క్రైస్తవులు :** ఓ! దేవునికి వందనాలు. మేమిప్పుడిక ఆకలితో మరణించం.

**విరోధి :** మనం మళ్ళీ విఫలమయ్యాం. వారు ఎలాంటి అనుమానానికి తావియ్యకుండా ఎంతో జ్ఞానయుక్తంగా ఆ డబ్బును వినియోగించారు. అయినా నేను మళ్ళీ ప్రయత్నిస్తాను.

**కథకుడు :** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగాలి.

**చర్చ :** దేవున్ని సేవించడానికి సంఘాలన్ని కలిసి నిర్వర్తించగల కార్యక్రమాలేమిటో కొన్ని ఉదాహరణలిస్తూ వాటిని గూర్చి చర్చించండి.

**పెద్ద పిల్లలు :** ఒక పుస్తకంలో “రాబడి” “ఖర్చు” అనే కాలమ్స్ గీసి ఒక అకౌంట్స్ పుస్తకం తయారు చేయాలి.

- రాబడి క్రింద పేదల కివ్వడానికి డబ్బు కూడబెట్టడం కొరకు తాము ఏమి అమ్మగలరో వ్రాయాలి.
- ఖర్చు క్రింద పేదల కొరకు వారు కొనదల్చుకొన్న వస్తువులేమిటో వ్రాయాలి.

**చిన్న పిల్లలు :** నాణెం పట్టుకొన్న చేతి పటం గీయాలి. (పాఠం మొదటి భాగంలోని పటం చూడండి)

- ఆ పటాలను ఆరాధన సమయంలో పెద్ద వారికి చూపించి, గొప్ప అవసరతలో ఉన్నవారికి జ్ఞానయుక్తంగానూ ధారాళంగానూ ఇవ్వడానికి సంఘాలు ఏ విధంగా కలిసి పనిచేయగలవో ఈ పటాలు వివరిస్తున్నాయని చెప్పాలి.

**కంఠత వాక్యం :** 1 కొరింథీ 9:6

**కవిత :** నలుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున సామెతలు 24:3–6 వచనాలను కంఠతా చెప్పాలి.

**ప్రార్థన :** “దేవా నీవు మాకెన్నో మంచి విషయాలనిచ్చావు. అవసరతలో ఉన్న వారికి మరియు దూరప్రాంతాలలో ఉన్న వారికి నీ వాక్యాన్ని అందించడానికి వెళ్ళే వారికి మేం సహాయపడాలని ఆశిస్తున్నాం. మా ఆస్తితో ఐశ్వర్యంతో నిన్ను ఘనపర్చడానికి సహాయం చేయి.”

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net